ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 03-01-2026 సంపుటి : 1 సంచిక :197 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు




● 85,700 పైన ముగిసిన సెన్సెక్స్, 26,300 దాటిన నిఫ్టీ ● పీఎస్‌యూ బ్యాంక్, ఆటో, మెటల్ షేర్లలో బలమైన కొనుగోళ్లు ● ఆల్-టైమ్ గరిష్టానికి చేరిన బ్యాంక్ నిఫ్టీ ● డాలర్‌తో పోలిస్తే 90 మార్కును దాటి బలహీనపడిన రూపాయి

## నీరు కాదు విషం పంపిణీ



● ఇండోర్‌లో కలుషిత నీరు ఘటనపై స్పందించిన రాహుల్ ● పేదలు ఎప్పుడు మరణించినా మోదీ మాత్రం మౌనంగానే ఉంటారని విమర్శలు

## దేశంలో పెరుగుతున్న వైట్ కాలర్ ఉగ్రవాదం



● దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విద్యావంతులు ● ఈ ధోరణి చాలా ఆందోళనకరం మంటూ రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు

దేశంలో 'వైట్ కాలర్' ఉగ్రవాదం పెరుగుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అత్యంత విద్యావంతులైన కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.

## దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికే

● ఫోర్బ్స్ ఇండియా నివేదికపై స్పందించిన మంత్రి నారా లోకేశ్ ● ఇదే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటూ ట్వీట్ ● దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి అగ్రస్థానం ● 26లో 25.3 శాతం వాటాతో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ● తర్వాతి స్థానాల్లో ఒడిశా, మహారాష్ట్ర ఉన్నాయని తెలిపిన ఫోర్బ్స్



వివరాలు-2లో

## వాట్సాప్‌లో 'న్యాయ సేతు'

● సామాన్యుడి ముంగిట ఉచిత న్యాయ సేవలు ● ఇకపై కోర్టులు, లాయర్ల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా చర్యలు ● 'సులభ న్యాయం' అనే నినాదంతో ఈ - ప్లాట్‌ఫారమ్ రూపకల్పన ● ప్రారంభించిన కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్



## గ్రీన్ కార్డు నిబంధనలు మరింత కఠినతరం




● వివాహం నిజమైనదా కాదా, వాళ్లు నిజంగానే కలిసున్నారా అని ఆరాలు ● అధికారులు నిశితంగా పరిశీలించి తరువాతే నిర్ధారణలు ● ట్రంప్ ప్రభుత్వ ఆదేశాలతో వివాహ ఆధారిత గ్రీన్ కార్డ్‌పై అనుమానాలు

అమెరికాలో శాశ్వత నివాస అనుమతిని ఇచ్చే గ్రీన్ కార్డు విషయంలో ట్రంప్ ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసింది. గ్రీన్ కార్డు హోల్డర్లు అమెరికా పౌరులతో సమానం కానప్పటికీ, వారికి అనేక సమాన హక్కులు లభిస్తాయని తెలిసిందే. గ్రీన్ కార్డు పొందడానికి ఒక సులువైన మార్గంగా అమెరికా పౌరులని వివాహం చేసుకునేవారు.

## వైద్య విద్యార్థుల్లో ఆత్మహత్యల నియంత్రణకు ప్రత్యేక శిక్షణ

● క్యూపీఆర్ ఇండియా సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఒప్పందం ● దేశంలోనే తొలిసారి ఏపీలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం ● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. అమెరికాకు చెందిన "క్వశ్చన్, పర్స్యూవేడ్ రిఫర్ ఇన్స్టిట్యూట్ ఇండియా (క్యూపీఆర్ ఐ) సంస్థతో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శుక్రవారం ఒప్పందాన్ని చేసుకుంది. దీని ప్రకారం.. ఎంబీబీఎస్ లో ప్రథమ సంవత్సరం (2025-26)లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో చేరిన విద్యార్థుల్లో మానసిక వికాసం పెంపొందింపచేసేందుకు, ఒత్తిడిని పారదోలేందుకు, ఆత్మహత్య ఆలోచనల నుంచి బయటపడేలా కళాశాలల వారీగా ఎంపికచేసిన తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నారు.



2లో

## నదీజలాల వివాదాలకు చెక్

● తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పరిష్కారానికి కమిటి ● కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో ఏర్పాటు ● సభ్యులుగా రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ● కృష్ణా, గోదావరి బోర్డుల చైర్మన్లు

తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర?యం తీసుకుంది.




2లో

కేంద్ర జలసంఘం చైర్మన్ నేత ృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు.

## నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్

తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనే యస్వామి ఆలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం దర్శించుకోనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మంజూరు చేసిన నిధులతో చేపట్టనున్న



2లో

అభివ ృద్ధి పనులకు ఈ సందర8ేగా శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల మధ్య కార్యక్రమాలు జరుగనున్నాయి.ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్, ఆలయ అధికారులు, అర్చకులతో మాట్లాడారు.

## దగదర్తి ఎయిర్‌పోర్ట్‌కు భూసేకరణ ..

### ఎకరానికి రూ.13 లక్షల పరిహారం

నెల్లూరు జిల్లా దగదర్తి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ అభివ ృద్ధికి ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దామవరం సర్వే నెంబర్ 1/1లోని అదనంగా 418.14 ఎకరాల సేకరణకు అనుమతినిచ్చింది. ఎకరానికి రూ.13 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర?యించింది. రూ.54.36 కోట్లు పరిహారం ఇచ్చేందుకు ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ సంస్థకు అనుమతి ఇచ్చింది. తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ ఏడీసీఎల్ ఎండీ, నెల్లూరు కలెక్టర్‌ను ఆదేశించింది.

## క్రిమిలేయర్ ఎత్తివేయాలి



● బీసీలకే ఎందుకు ఈ నిబంధనలు ● బీసీల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న దీనిని తొలగించాలి ● డిమాండ్ల సాధనకై జనవరి 8న విజయవాడలో రెండు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల బహిరంగ సభ

## రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

● 21 లక్షల మందికి కొత్త పాస్ బుక్‌లు ● హక్కుదారులు లేకుండా జగన్ ఫొటోలు వేసుకున్నాడు ● జగన్ తుగ్లక్ చర్యలతో వ్యవస్థల్ని నాశనం చేశాడు ● రీ సర్వే పూర్తయిన అందరికీ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



2లో

రాజముద్రతో 21 లక్షల మందికి నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని జే.పంగలూరు మండలం, తూర్పు తక్కెళ్లపాడులో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ముందుగా రూ.20 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును మంత్రి ప్రారంభించారు.

## బంగ్లాదేశ్ తరహా తిరుగుబాటు రావాలి



● పాలకులను రోడ్ల మీద పరుగెత్తించి కొట్టాలి ● శ్రీలంక, నేపాల్‌ను చూసి నేర్చుకోవాలంటూ ఉద్వేగం ● కుర్చీల నుంచి ఈడ్చుకురండి అంటూ ఫైర్ ● జేజేపీ చీఫ్ అజయ్ చౌతాలా వ్యాఖ్యలతో హరియాణా రాజకీయాల్లో కలకలం

# కృష్ణ యాదవ్ చేతుల మీదుగా రైతులకు రాజముద్ర పాస్‌పుస్తకాలు

- శ్రీకాళహస్తి మండలంలోనే మొట్టమొదట పంపిణీ
- VRO పూరిమకు అభినందనలు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, జనవరి 2: రిపోర్టర్ : మునిరత్నం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన కొత్త పాస్‌పుస్తకాలను జారీ చేయాలని నిర?యించిన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలంలో మొట్టమొదటిసారిగా ముచ్చివోలు సచివాలయ పరిధిలోని బోడావారిపల్లి గ్రామ రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల టిడిపి అధ్యక్షులు అక్షింతల క ృష యాదవ్ పాల్గొని రైతులకు పాస్‌పుస్తకాలను అందజేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి యొక్క ఆదేశాలతో త్వరితగిన శ్రీకాళహస్తి నియోజకవర్గం రైతులకువారి భూములకు భరోసా లభిస్తోందని తెలియజేసారు. అదేవిధంగా గత వైయస్ఆర్సీపీ పాలనలో రీసర్వే పేరుతో రైతుల భూములపై అనిశ్చితి నెలకొందని, అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ఫోటోలు ముద్రించిన పాస్‌పుస్తకాలు ఇవ్వడం వల్ల భూముల భద్రతపై రైతుల్లో భయం ఏర్పడిందని అన్నారు. ఆ భయమే రైతులను ఆలోచింపజేసి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఓడించడానికి కారణమైందని వ్యాఖ్యానించారు. అదే సమయంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు రైతులకు భరోసా ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన వెంటనే నిష్పక్షపాత సర్వే నిర్వహించి, ఏ నాయకుడి ఫోటో లేకుండా కేవలం ప్రభుత్వ రాజముద్రతో పాస్‌పుస్తకాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన హామీ ప్రకారమే రాష్ట్రవ్యాప్తంగా ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతూ ఉండగా, శ్రీకాళహస్తి మండలంలోనే మొట్టమొదటగా ముచ్చువోలు సచివాలయ పరిధిలోని బోడా వారి పల్లి రైతులకు కొత్త పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. రైతులు ప్రస్తుతం ఉన్న పాత పాస్ పుస్తకాలను రెవెన్యూ అధికారులకు సమర్పించి, వాటి స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో జారీ చేసిన కొత్త పాస్‌పుస్తకాలను స్వీకరించాలని ఆయన సూచించారు. కొత్త పాస్ పుస్తకాలలో ఏవైనా పొరపాట్లు ఉంటే, సంబంధిత సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకొని సవరణ చేసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీఆర్ఓ పూరి?మను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రైతుల హక్కులను కాపాడే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని, ఇవి రైతులకు దీర్ఘకాలిక భద్రతను కల్పిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జిలు నరసయ్య, చరణ్ మరియు చెలికం శ్రీకాంత్ రెడ్డి, బూత్ ఇన్చార్జిలు మురళి మోహన్ రెడ్డి మరియు మల్లికార్జున్, పవన్ రాయల్, సుబ్బు రాయల్, మరియు రెవెన్యూ అధికారులు మరియు స్థానిక రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మోసవాలు

- మర్వెల్ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల భాగంగా జెడ్పీహెచ్ఎస్ మార్వెల్లీలో అవగాహన కార్యక్రమం

**గాయత్రి వార్తలు,**



మర్వేల్లి జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వాహన తనిఖీ అధికారులు శ్రీ పి. గౌతమ్ రాజ్, శ్రీ టి. వెంకటేశం, శ్రీ మోహన్ జెడ్పీహెచ్ఎస్ మార్వెల్లీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చు" అని తెలిపారు. అలాగే ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి డి. సాయిలీల , ఉపాధ్యాయులు జె. సరస్వతి, కె.ఎల్. శ్రీనివాస్ రావు, టి. విజయరావు, శ్రీదేవి, చంద్రశేఖర్, రమాలక్ష్మి మేడం, పి. లింగం, లవకుశం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేల్పుగొండలోని రామచరణ్ గుట్టపై ఘనంగా లక్ష దీపారాధన

**గాయత్రి వార్తలు,**

**రామచలం గుట్టపై ఘనంగా లక్షదీపరాధన**

మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామం లోని రామచలం కొండపై వెలసిన దివ్యక్షేత్రంమైన శ్రీ రామాలయ ఆలయం కొండ పై వెలసిన ప్రతి సంవత్సరం జనవరి రెండవ తేదీన నిర్వహించే లక్షదీపారాధన మహోరీత్సవ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్ని శ్రీ ఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతులు రాజయోగి వెంకటస్వామి దివ్య ఆశీస్సులతో ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది శ్రీ ఆత్మనంద ఆశ్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా భక్తులు అలనా పాలన చూస్తు కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగుబంగారమై వెలుగొలుతున్న వెల్పుగొండ గ్రామంలో వెలసిన దివ్యక్షేత్రం శ్రీ సీతారాముల క్షేత్రం వెలసిన రామలింగేశ్వరునికి శుక్రవారం పంచామ ృతములతో రుద్రాభిషేకం ఉదయం గణపతి పూజ గోపూజ గురు పూజ స్వస్తి వచనము అగ్ని ప్రతిష' శ్రీ రామ మూల మంత్రహవనము మన్యు సుక్యా యాగము హారతి నిర్వహిస్తారు. రాత్రి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లక్షదీపారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. స్వామివారి ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు. అన్నదాన కార్యక్రమం చేపడుతారు. రాత్రి భజన సంకీర్తనలతో ఆలయం కనువిందు చేస్తుంది.

# రైతుల సమస్యలు పరిష్కరించేందుకే వందరోజుల కార్యక్రమం.




**పెదకూరపాడు జనవరి 2 గాయత్రి వార్తలు,**

మండలంలోని చిన మక్కెన గ్రామంలో " ప్రజల వద్దకు ప్రవీణ్ : 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ 28వ రోజు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.గ్రామంలో 15 ఎకరాల వరకు 22ఎ లిస్ట్ లో ఉన్నాయని ఎమ్మెల్యే ద ృష్టికి రైతులు తీసుకొచ్చారు. తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివ ృద్ధి పథకాలు పై ప్రజలు సంత ృప్తితో ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు.రానున్న రోజుల్లో కూటమి అమలు చేయనున్న అభివ ృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వెన్నా సాంబశివరెడ్డి ఎమ్మార్వో మండల పార్టీ అధ్యక్షులు మరియు నాయకులు మండల అధికారులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల ప్రయాణయి స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు.

**అమరావతి: గాయత్రి వార్తలు,**



మండల పరిధిలోని దిడుగు గ్రామ సమీపంలో రెండు ప్రైవేటు స్కూల్ బస్సులు ఢీకొని విద్యార్థులకు స్వల్ప గాయాలైన సంఘటన శుక్రవారం సాయంకాలం నెలకొంది. అధికారులు తూతూ మంత్రంగా ఫిట్నెస్ పరిశీలన చేసి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన చెందారు. పెను ప్రమాదం తప్పిందని లేకుంటే కుంటలోకి దూసుకుపోయేదేనని స్థానిక ప్రజలు అన్నారు. అమరావతి ధరణికోటకు చెందిన ధాన్యకటక కాలేజీ బస్సు, చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన బస్సు ఢీకొట్టుకోవడంతో ప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు. బ్రేక్ ఫెయిల్ అవ్వటమే ప్రమాదానికి గల కారణమని డ్రైవర్ తెలిపారు. ఫిట్నెస్ లేని ఓవర్ లోడ్ తో ప్రయాణం చేసే బస్సులపై ఆర్టీవో అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని విద్యార్థి తల్లిదండ్రులు ఉన్నారు. ప్రైవేటు స్కూలు బస్సుల పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి డ్రైవర్ లైసెన్స్ లోను పరిశీలించి ఫిట్నెస్ వివరాలు తెలుసుకుని సీటింగు లోడింగ్ వివరాలు క్షుణ?ంగా పరిశించాలని ప్రతి బస్సులో క్లీన్ అన్న కూడా ఏర్పాటు చేయాలని అధిక లోడులో పిల్లలను ఎక్కించకుండా చర్యలు తీసుకునేలా యంత్రాంగం పనిచేయాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరారు.

# మహిళల సొమ్ము దారి మళ్లిస్తే జైలుకే : పల్నాడు కలెక్టర్

**గాయత్రి వార్తలు,**



పల్నాడు జిల్లా లో డ్వాక్రా, మెప్మా స్వయం సహాయక సంఘాల నిధుల గోల్ మాల్ పై కలెక్టర్ క ృతికా శుక్లా సీరియస్ అయ్యారు. అవినీతిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. నిధులు దారి మళ్లించిన బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, దుర్వినియోగమైన ప్రతి పైసా రికవరీ చేస్తామన్నారు. అక్రమాల వల్ల నష్టపోయిన మహిళా సంఘాలకు ప్రభుత్వం తరపున అండగా ఉండి, తిరిగి రుణాలు పొందేలా చర్యలు చేపడతామని అన్నారు...

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పెదకూరపాడు: జనవరి 2 గాయత్రి వార్తలు,**



మండలంలోని పాటిబండ్ల పెదకూరపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.రబి పంటలైన సెనగ, కంది పంటలను వ్యవసాయ అధికారి క ృష?య్య రైతు సేవా కెంద్ర సిబ్బందితో కలిసి పరిశీలించారు.కంది పంటలో మారుకా,పాడ్ ప్లై వాడడం ద్వారా నివారణ జరుగుతుందన్నారు. రైతు విశిష్ట సంఖ్య పొందని రైతు సోదరులు రైతు విశిష్ట సంఖ్య నమోదు కొరకు గ్రామ రైతు సేవ కేంద్ర సిబ్బందిని ఆధార్, పట్టాదారు పాసుబుక్, ఆధార్ కి అనుసంధానం అయిన మొబైల్ నెంబర్ తో సంప్రదించాలన్నారు. తద్వారా అర్హత కలిగిన రైతు సంక్షేమ పథకాలను పొందవచ్చు అని తెలిపారు. రబీ లో వేసినటువంటి రబీ పంటలు శనగ మొక్కజొన్న కంది మినుము పెసర నువ్వులు ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది బి.సంధ్యా భాయి, వి.విదూష మరియు ఆయా గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# VRO పూరిమను అభినందించిన శ్రీకాళహస్తి మండల టీడీపీ అధ్యక్షులు అక్షింతల క ృష యాదవ్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, జనవరి 2:**



శ్రీకాళహస్తి మండలం, ముచ్చివోలు గ్రామ సచివాలయ పరిధిలోని బోడవారిపల్లె రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన భూమి పాస్ పుస్తకాలను మండలంలోనే తొలిసారిగా వేగవంతంగా అందజేయడంలో కీలక పాత్ర పోషించిన పూరిమను శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్షింతల క ృష యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములకు సంబంధించి ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీకి ఇచ్చిన ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ముచ్చివోలు గ్రామంలోని బోడవారిపల్లె రైతులకు అత్యంత త్వరితగతిన పాస్ పుస్తకాలు అందేలా పూరిమ క ృషి చేశారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను గుర్తించి, బాధ్యతతో విధులు నిర్వహిస్తున్న అధికారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇలాంటి అంకితభావంతో పనిచేసే అధికారుల వల్లే రైతులకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ పథకాలు ప్రజల వరకు సక్రమంగా చేరుతాయని అక్షింతల క ృష? యాదవ్ అన్నారు.


# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన బియ్యపు మధుసూదన్ రెడ్డి





**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు,**

వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మాజీ మంత్రి అయిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తన స్వగ ృహంలో మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకుల మధ్య ఆత్మీయ వాతావరణంలో రాజకీయ అంశాలు, రాష్ట్ర అభివ ృద్ధి, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ ఆత్మీయ కలయికలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, సిరాజ్ బాష మరియు శ్రీకాళహస్తి ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ జయశ్యామ్ రాయల్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.



## నిర్మాతగా జనసేన కార్యదర్శి.. డిజాస్టర్ దర్శకుడితో పవన్ సినిమా

పవన్ కల్యాణ్ హీరోగా, సురేందర్ రెడ్డి దర్శకత్వంలో కొత్త సినిమాను ప్రకటించారు. జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా అధికారికంగా ప్రకటించారు. ఈ మూవీలో పవన్ విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. వీరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని చాలారోజుల క్రితమే ప్రకటించారు. దర్శకుడు సురేంద్ర రెడ్డి 2023లో తెరకెక్కించిన ఏజెంట్ సినిమా భారీ డిజాస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ మూవీ తర్వాత ఆయన మరో సినిమా ప్రకటించలేదు. అయితే, తాజాగా పవన్ కల్యాణ్‌తో సినిమా చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. వక్కంతం వంశీ ఈ ప్రాజెక్ట్‌కు కథ అందిస్తున్నాడు. అయితే, డైరెక్టర్ సురేందర్ రెడ్డి ఇప్పటికే రవితేజకు ఈ కథను వినిపించారని సమాచారం. పలు కారణాల వల్ల షూటింగ్ వరకు చేరలేదని టాక్ వుంది. గతంలో ఆయన తెరకెక్కించిన సైరా నరసింహారెడ్డి, ఏజెంట్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో సరైన కథ కోసం సురేంద్ర రెడ్డి ప్లాన్ చేస్తుండగా వక్కంతం వంశీ చెప్పిన కథతో పవన్ వద్దకు వెళ్లడంతో ఆయన ఓకే చేసినట్లు సమాచారం. హైదరాబాద్‌లో గన్ కల్చర్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుందని తెలుస్తోంది. అయితే, ఇదే స్టోరీని రవితేజకు చెబితే నో అన్నారని టాక్ ఉంది. నిర్మాత రామ్ తాళ్లూరి గతంలో రవితేజతో నేల టికెట్టు, డిస్కో రాజా చిత్రాలను నిర్మించారు.

## ఓటీటీలో 'రాజ్ తరుణ్' సినిమా.. ఈ ఏడాది ఫస్ట్ సినిమా ఇదే



రాజ్ తరుణ్ నటించిన 'పాంచ్‌మినార్' సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇప్పటికే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. కానీ, తాజాగా మరో ఓటీటీలోకి ఈ మూవీ వచ్చేసింది. రామ్ కడుముల దర్శకత్వం వహించిన ఈ మూవీలో రాశీ సింగ్ హీరోయిన్ కాగా బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 1 నుంచి ఆహా తెలుగు ఓటీటీలో పాంచ్ మినార్ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. థియేటర్‌లో పెద్దగా ప్రేక్షకులను ఈ మూవీ మెప్పించలేకపోయింది. దీంతో కేవలం వారానికే అమెజాన్ ప్రైమ్‌లో మొదటగా స్ట్రీమింగ్‌కు వచ్చేసిన విషయం తెలిసిందే.. గోవిందరాజు సమర్పణలో మాధవి, ఎంఎస్ఎం రెడ్డి ఈ మూవీని నిర్మించారు. ఆహాలో ఈ ఏడాది ఫస్ట్ సినిమా ఇదే కావడం విశేషం.

**కథేంటి..?**

కిట్టు (రాజ్ తరుణ్) నిరుద్యోగి. ఉద్యోగం సంపాదించే క్రమంలో ఈజీగా డబ్బులు సంపాదించాలనుకుంటాడు. బిట్‌కాయిన్ స్కామ్ ఐదు లక్షలు పోగొట్టుకుంటాడు. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు క్యాబ్ డ్రైవర్‌గా మారతాడు. ఒకసారి ఇద్దరు హంతకులు కిట్టు క్యాబ్ బుక్ చేసుకుని అతడి ముందే ఓ హత్య చేస్తారు. వాళ్ల ముందు చెవిటివాడిగా నటించి తప్పుకున్న కిట్టు తర్వాత ఏం చేశాడు? అదేరోజు కిట్టుకు కోట్ల రూపాయల డబ్బు ఎలా వచ్చింది? దాంతో ఏం చేశాడు? అన్నది ఓటీటీలో చూడాల్సిందే!

## అరబ్ దేశాల్లో నిషేధం, అయినా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ .. 'ధురంధర్'తో సారా అర్జున్ రేర్ ఫీట్



'ధురంధర్'డ ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న సినిమా. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, 'యూరి: ది సర్జికల్ స్ట్రైక్స్' ఫేమ్ ఆదిత్య ధర్ నిర్మించి తెరకెక్కించిన ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మోస్తరు అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద గట్టి సందడి చేస్తూ దూసుకుపోతోంది. పాకిస్థాన్ తీవ్రవాదం, భారత్‌పై జరుగుతున్న కుట్రలను రియలిస్టిక్‌గా చూపించిన విధానం కారణంగా ఈ సినిమాపై అరబ్ దేశాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో 'ధురంధర్' విడుదలకు నిషేధం విధించారు. సినిమాలో కీలక ఘట్టాల్లో దుబాయ్ సహా గల్ఫ్ దేశాల ప్రస్తావన ఉండటమే ఈ నిషేధానికి ప్రధాన కారణమని బాలీవుడ్ వర్గాలు, ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. అయితే అరబ్ దేశాల్లో నిషేధం ఉన్నప్పటికీ, భారత్‌తో పాటు యూరప్, ఉత్తర అమెరికా మార్కెట్లలో ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు రాబడుతోంది. వరల్డ్ బాక్సాఫీస్ వద్ద ఇప్పటివరకు రూ.1100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించి, ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా 'ధురంధర్' నిలిచింది. ఈ ఘన విజయం సినిమాలో నటించిన నటీనటులందరికీ ఊహించని స్థాయి పాపులారిటీని తెచ్చిపెట్టింది.ఇక ఈ చిత్రంతో ప్రత్యేకంగా వార్తల్లో నిలుస్తున్నది హీరోయిన్ సారా అర్జున్. రణ్‌వీర్ సింగ్‌కు జోడీగా నటించిన సారా ఈ సినిమాతో రేర్ ఫీట్ సాధించింది. ఆరేళ్ల వయసులోనే చైల్డ్ ఆర్టిస్ట్‌గా చియాన్ విక్రమ్ నటించిన 'దైవ తిరుమగల్' (తెలుగులో 'నాన్న') చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన సారా, తొలి సినిమాతోనే అవార్డులు అందుకుంది. ఇప్పటివరకు 17 సినిమాల్లో బాలనటిగా నటించిన ఆమె, మణిరత్నం తెరకెక్కించిన 'పొన్నియిన్ సెల్వన్'లో యంగ్ నందినిగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు కేవలం 20 ఏళ్ల వయసులోనే హీరోయిన్‌గా తొలి చిత్రంతో రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకుంది సారా అర్జున్. భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత చిన్న వయసులో హీరోయిన్‌గా వెయ్యి కోట్ల సినిమా సాధించిన నటిగా ఆమె రికార్డు సృష్టించింది. సాధారణంగా ఈ ఫీట్‌ను హీరోయిన్లు 30 ఏళ్ల వయసులో సాధిస్తే, సారా మాత్రం అది కూడా తొలి సినిమాతోనే సాధించడం విశేషంగా మారింది.సారా అర్జున్ తండ్రి కూడా నటుడే కావడం మరో విశేషం. ఆమె తండ్రి రాజ్ అర్జున్, హిందీతో పాటు తెలుగులో 'డియర్ కామ్రేడ్' వంటి చిత్రాల్లో నటించారు. నట వారసత్వంతో చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చిన సారా, ఇప్పుడు హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఇక గుణశేఖర్ తెరకెక్కిస్తున్న 'యుఫోరియా' చిత్రంతో 2026లో తెలుగు ప్రేక్షకులను హీరోయిన్‌గా పలకరించనుంది సారా అర్జున్.

## మళ్లీ రషీద్‌కే పగ్గాలు.. అఫ్గనిస్థాన్ స్క్వాడ్‌లో ఆల్‌రౌండర్లకే పెద్దపీట!



కొత్త ఏడాది ఆరంభంలోనే క్రికెట్ అభిమానులకు పూనకాలు తెప్పించేందుకు పొట్టి ప్రపంచకప్ సిద్ధమవుతోంది. ఫిబ్రవరిలో మొదలయ్యే ఈ విశ్వ క్రీడా పోటీల కోసం అఫ్గనిస్థాన్ సెలెక్టర్లు స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి ఐదుగురు ఆల్‌రౌండర్లతో పటిష్టమైన బృందాన్ని ప్రకటించారు. రషీద్ ఖాన్ కెప్టెన్‌గా 15మందితో కూడిన స్క్వాడ్‌న వరల్డ్ కప్ బరిలోకి దిగనుంది. టీ20ల్లో సంచలన విజయాలకు కేరాఫ్ అయిన అఫ్గనిస్థాన్ ఈసారి ప్రపంచకప్‌లో సత్తా చాటాలనుకుంటోంది. రెండేళ్ల క్రితం రషీద్ ఖాన్ సారథ్యంలో పాకిస్థాన్‌కు షాకిచ్చిన కాబూలీ టీమ్.. సెమీస్ వరకూ వెళ్లింది. ఈసారి అంతకుమించి అంటే ఫైనల్, అదృష్టం కలిసొస్తే తొలి ఐసీసీ టైటిల్ ఒడిసిపట్టాలని రషీద్ సేన పట్టుదలతో ఉంది. ఉపఖండంలో, ఐపీఎల్‌లో ఆడని అనుభమున్న రషీద్, నబీ, నూర్ అహ్మద్, రహ్మానుల్లా గుర్బాజ్, ఒమర్‌జాయ్ వంటి ఆల్‌రౌండర్లు అఫ్గనిస్థాన్‌కు కొండంత బలం కానున్నారు. ఫిబ్రవరిలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్ కోసం వికెట్ కీపర్లుగా రహ్మానుల్లా గుర్బాజ్, మొహమ్మద్ ఇషాక్ ఎంపికయ్యారు. బౌలింగ్ విభాగంలో మిస్టరీ స్పిన్నర్ నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, ఫజల్‌హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఉన్నారు. మెగా టోర్నీ గ్రూప్ దశలో ఫిబ్రవరి 8న న్యూజిలాండ్‌ను రషీద్ సేన ఢీకొట్టనుంది.

అఫ్గనిస్థాన్ టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : రషీద్ ఖాన్(కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సెదీకుల్లా అటల్, ఫజల్ హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, మొహమ్మద్ ఇషాక్, షహీదుల్లా కమల్, మొహమ్మద్ నబీ, గుల్బదిన్ నబీ, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, డార్విష్ రసూలి. ఇబ్రహీం జర్దానీ.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.